# ఇండియన్ ఎకానమీ

## భారత ఆర్థిక వ్యవస్థ

**1.** జాతీయ తయారీ విధానం (National Manufacturing Policy) ప్రకారం కిందివాటిలో సరైనవి ఏవి?

1) 2022 నాటికి జీడీపీలో తయారీ రంగం వాటాను 25 శాతానికి పెంచడం.

2) 2022 నాటికి 100 మిలియన్ల ఉద్యోగాలను సృష్టించడం.

3) తయారీ రంగంలో 12%–14% సగటు వార్షిక వృద్ధిరేటు సాధించడం.

ఎ) 1, 2 మాత్రమే   బి) 2, 3 మాత్రమే   సి) 3 మాత్రమే   డి) అన్నీ

**2.** ముద్రా (MUDRA) ను విస్తరించండి.

ఎ) Major Units Development and Refinance Agency Ltd.

బి) Medium Units Development and Refinance Agency Ltd.

సి) Micro Units Development and Refinance Agency Ltd.

డి) Manufacturing Units Development and Refinancing Agency Ltd.

**3.** ముద్రాకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) ప్రధానమంత్రి 2015 ఏప్రిల్ 18న ముద్రాను ప్రారంభించారు.

బి) 2015 – 16లో ఒక లక్ష కోట్ల రూపాయలను పరపతిగా అందించాలనుకున్నారు.

సి) ముద్రా ద్వారా పరపతిని శిశు (రూ. 50 వేల వరకు), కిశోర్ (రూ. 50 వేలు – రూ. 5 లక్షలు), తరుణ్ (రూ. 5 లక్షలు – రూ. 10 లక్షలు) అనే మూడు విభాగాలుగా అందిస్తారు.

డి) ఇప్పటికే పరపతి అందిస్తున్న నాబార్డ్ ద్వారా దీన్ని అమలు చేస్తారు.

**4.** కిందివాటిలో 'మహారత్న' కంపెనీ హోదా కలిగినవి ఏవి?

1) ONGC   2) NTPC   3) SAIL   4) NALCO

ఎ) 1, 2 మాత్రమే   బి) 2, 4 మాత్రమే   సి) 1, 2, 3 మాత్రమే   డి) అన్నీ

**5.** కిందివాటిలో 'నవరత్న' కంపెనీ కానిది?

ఎ) NALCO   బి) HAL   సి) MTNL   డి) BHEL

**6.** 2015 సంవత్సరానికి ఫార్చ్యూన్ 'గ్లోబల్ – 500' కంపెనీల జాబితాలో ఎన్ని భారతీయ కంపెనీలు చోటు సంపాదించాయి?

ఎ) 7   బి) 12   సి) 3   డి) 15

**7.** కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల సర్వే 2014 – 15 ప్రకారం కిందివాటిలో సరైనవి ఏవి?

1) 298 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లోని (CPSE) మొత్తం పెట్టుబడి రూ. 10,96,057 కోట్లు.

2) 235 CPSE ల నికర లాభం రూ. 1,03,003 కోట్లు.

3) 77 CPSE ల నికర నష్టం రూ. 27,360 కోట్లు.

4) రూ. 56,527 కోట్ల డివిడెండ్‌ను CPSE లు చెల్లించాయి.

ఎ) 1, 2 మాత్రమే   బి) 2, 3 మాత్రమే   సి) 2, 3, 4 మాత్రమే   డి) అన్నీ

**8.** కింద పేర్కొన్న వివిధ సంస్థలు, వాటి వార్షిక చమురు శుద్ధి సామర్థ్యాలను సరిగా జతపరచండి.

| సంస్థ | సామర్థ్యం |
|---|---|
| I. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (IOC) | A) 18.1 MT |
| II. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ (HPCL) | B) 27.5 MT |
| III. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (BPCL) | C) 23.8 MT |
| IV. ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ONGC) | D) 69.3 MT |

ఎ) I-A, II-B, III-C, IV-D  బి) I-D, II-C, III-B, IV-A

సి) I-A, II-B, III-D, IV-C  డి) I-C, II-A, III-B, IV-D

**9.** తాటిపాక చమురు శుద్ధి కర్మాగారం ఏ కంపెనీ ఆధ్వర్యంలో పనిచేస్తోంది?

ఎ) ఓఎన్‌జీసీ  బి) బీపీసీఎల్  సి) ఐఓసీ  డి) రిలయన్స్

**10.** World Steel Association (WSA) వెల్లడించిన వివరాల ప్రకారం కిందివాటిలో సరైనవి ఏవి?

1) భారతదేశం 14.56 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తితో ప్రపంచంలోనే తృతీయ స్థానంలో నిలిచింది.

2) ఉక్కు ఉత్పత్తిలో చైనా, జపాన్ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఉన్నాయి.

3) ప్రపంచ ఉక్కు ఉత్పత్తిలో ఒక్క చైనానే 65 మిలియన్ టన్నులు (దాదాపు సగం) ఉత్పత్తి చేస్తుంది.

ఎ) 1, 2 మాత్రమే  బి) 2, 3 మాత్రమే  సి) 1, 3 మాత్రమే  డి) అన్నీ

**11.** 'అజీవిక'కు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) స్వర్ణ జయంతి గ్రామ స్వరాజ్‌గార్ యోజన పథకాన్నే 'అజీవిక'గా పేరు మార్చారు.

బి) పేద కుటుంబంలోని కనీసం ఒక మహిళనైనా స్వయం సహాయక బృందం (SHG)లో సభ్యురాలిగా చేస్తారు.

సి) వంద శాతం లబ్ధిదారులను ఎస్సీ, ఎస్టీ వర్గాల నుంచే ఎంపిక చేస్తారు.

డి) ఈ పథకం కింద సామర్థ్య నిర్మాణం, నైపుణ్యాల పెంపు కోసం శిక్షణ ఇస్తారు.

**12.** కిందివాటిలో సరైనవి ఏవి?

1) భారతదేశంలో 15 – 59 సంవత్సరాల మధ్య జనాభా అధికంగా ఉండి 'జనాభా లాభం' (Population Dividend) ను 2040 వరకు కలిగి ఉంటుంది.

2) భారత్‌లో శ్రామిక దళంలో కేవలం 2.3% మాత్రమే శిక్షణ పొందారు.

3) యువతకు శిక్షణ ఇవ్వడానికి ప్రధానమంత్రి జాతీయ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఎ) 1, 2 మాత్రమే  బి) 2, 3 మాత్రమే

సి) 1, 3 మాత్రమే  డి) అన్నీ

**13.** కింది పథకాలు, వాటిలో చేరడానికి అర్హులయ్యే వయసును సరిగా జతపరచండి.

| | |
|---|---|
| I) ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన | A) 18 – 40 సంవత్సరాల మధ్య వారు |
| II) ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన | B) 18 – 50 సంవత్సరాల మధ్య వారు |
| III) అటల్ పెన్షన్ యోజన | C) 18 – 70 సంవత్సరాల మధ్య వారు |

ఎ) I-C, II-B, III-A  బి) I-A, II-C, III-B

సి) I-B, II-A, III-C  డి) I-C, II-A, III-B



www.eenadupratibha.net

**14.** 'ప్రధానమంత్రి ఉజ్వల యోజన'కు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

1) ఈ పథకం కింద 50 మిలియన్ల LPG కనెక్షన్లను పేద కుటుంబాలకు అందించనున్నారు.

2) ఈ పథకం కింద రూ. 8,000 కోట్లు ఖర్చు చేయనున్నారు.

3) ఈ పథకాన్ని రాబోయే మూడేళ్ల (2016–17, 2017–18, 2018–19) కాలంలో అమలు చేయనున్నారు.

4) ప్రపంచ బ్యాంక్ అంచనాల ప్రకారం సురక్షితమైన వంట చెరకు ఉపయోగించకపోవడం వల్ల భారత్‌లో 25 లక్షల మంది మరణిస్తున్నారు.

ఎ) 1, 2 మాత్రమే బి) 2, 3, 4 సి) 1, 2, 3 డి) అన్నీ

**15.** 'సుకన్య సమృద్ధి యోజన' పథకానికి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) పుట్టిన శిశువు నుంచి పదేళ్ల వయసును వచ్చేవరకు ఏ ఆడపిల్ల పేరుతోనైనా ఖాతా తెరవచ్చు.

బి) ఈ పథకం కింద ఒక సంవత్సరంలో కనీసం రూ. 1000 నుంచి గరిష్ఠంగా రూ. 1.5 లక్షల వరకు జమ చేయొచ్చు.

సి) ఈ ఖాతా ప్రారంభించిన తేదీ నుంచి 21 సంవత్సరాలు లేదా 18 సంవత్సరాలు దాటిన తర్వాత అమ్మాయి వివాహమయ్యే వరకు అమల్లో ఉంటుంది.

డి) ఈ పథకంలోని డిపాజిట్లకు 9.1% వడ్డీ ఇస్తారు. కానీ డిపాజిట్ మొత్తానికి ఆదాయపుపన్ను మినహాయింపు వర్తించదు.

**16.** బలహీన వర్గాలకు ఎప్పటికల్లా అందరికీ ఇళ్లు అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది?

ఎ) 2040 బి) 2033 సి) 2022 డి) 2044

**17.** శ్యామాప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ కింద గ్రామ సముదాయాల్లో కిందివాటిలో వేటిని అందించనున్నారు?

1) ఆర్థిక కార్యక్రమాల్లో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ

2) డిజిటల్ అక్షరాస్యత

3) సంచార ఆరోగ్యశాల

4) గ్రామాల మధ్య రహదారుల అనుసంధానం

ఎ) 1, 2, 3 బి) 2, 3, 4

సి) 1, 3, 4 డి) అన్నీ

**18.** ప్రధానమంత్రి జనధన్ యోజన (PMJDY) కు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) ఖాతాదారుడు ఖాతాలో 'సున్నా' నిల్వతో కూడా 'రూపే' డెబిట్ కార్డుతోపాటు ఒక లక్ష వరకు ప్రమాదబీమాను పొందొచ్చు.

బి) ఖాతా ప్రారంభించిన మూడు నెలల తర్వాత ఖాతాదారు బ్యాంకు నుంచి రూ. 5,000 వరకు రుణ సదుపాయం పొందొచ్చు.

సి) ఖాతాదారులు National Payments Corporation of India (NPCI) అందించే సాంకేతిక పరిజ్ఞానంతో సాధారణ మొబైల్ ఫోన్లలో కూడా ఖాతా నిల్వ వివరాలు చూసుకోవచ్చు. నిధులు బదిలీ చేయొచ్చు.

డి) National Unified USSD Platform (NUUP) ద్వారా మొబైల్ బ్యాంకింగ్ కార్యకలాపాలు ఖాతాదారుకు అందుబాటులో ఉంటాయి.

**19.** ప్రధానమంత్రి ఖనిజ క్షేత్ర కళ్యాణ యోజన (PMKKKY) దేనికి సంబంధించింది?

ఎ) ఖనిజ తవ్వకాలను మరింత పెంచడం

బి) ఖనిజాల ఎగుమతులను పెంచడం

సి) ఖనిజాల నాణ్యత పరిశీలన

డి) ఖనిజ తవ్వకాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పన

www.eenadupratibha.net

**20.** 'దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన' పథకానికి సంబంధించి కిందివాటిలో సరైనవి ఏవి?

1) 2017 నాటికి పదిలక్షల మంది గ్రామీణ యువతకు ఉపాధి కల్పించడం లక్ష్యం.

2) ఈ పథకం కింద నమోదుకు కనీస వయసు 15 సంవత్సరాలు.

3) అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన శిక్షణను అందించడం.

4) ఈ పథకాన్ని 2015 సెప్టెంబరు 25న ప్రారంభించారు.

ఎ) 1, 2, 3 బి) 2, 3, 4 సి) 1, 3, 4 డి) అన్నీ

**21.** 'సంసద్ ఆదర్శ గ్రామ యోజన'కు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) ఈ పథకం కింద 2016 నాటికి ప్రతి పార్లమెంట్ సభ్యుడు తన ప్రాంతంలో ఒక గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి.

బి) 2019 నాటికి మరో రెండు గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి.

సి) 2014 ఆగస్టు 15 నాటి ప్రసంగంలో ప్రధానమంత్రి ఈ పథకాన్ని ప్రకటించారు.

డి) వాజ్‌పేయీ పుట్టిన రోజు సందర్భంగా డిసెంబరు 25, 2014 నుంచి ఈ పథకం అమలవుతోంది.

**22.** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (MGNREGS) కు సంబంధించి కిందివాటిలో సరైనవి ఏవి?

1) ఈ పథకాన్ని 2006 ఫిబ్రవరి 2న ప్రారంభించారు.

2) సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన (SGRY), జాతీయ పనికి ఆహార పథకం (NFFWP) లను MGNREGS లో విలీనం చేశారు.

3) ప్రపంచ బ్యాంక్ అంచనాల ప్రకారం MGNREGS ప్రపంచంలో అతిపెద్ద సామాజిక భద్రత పథకం.

4) ప్రస్తుతం దేశంలోని 200 జిల్లాల్లో ఈ పథకం అమలవుతోంది.

ఎ) 1, 2, 3 బి) 2, 3, 4

సి) 1, 2, 4 డి) అన్నీ

**23.** 'భారత్‌మాల' ప్రాజెక్టు దేనికి సంబంధించింది?

ఎ) దేశంలోని నదుల అనుసంధానం

బి) దేశంలోని ఓడరేవులను కలుపుతూ రహదారుల నిర్మాణం

సి) దేశంలోని విమానాశ్రయాలను కలుపుతూ రోడ్ల నిర్మాణం

డి) దేశ సరిహద్దులన్నింటినీ రోడ్లతో అనుసంధానించడం

**24.** 2015 జులై 1న కేంద్ర ప్రభుత్వం వినియోగదారుల ధరల సూచీ (CPI) ఆధారంగా కనీస వేతనంగా ఎంత మొత్తాన్ని నిర్ణయించింది?

ఎ) రూ. 137 బి) రూ. 115

సి) రూ. 160 డి) రూ. 175

**25.** కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) తొలిదశలో ఎంపిక చేసిన 12 నగరాల్లో HRIDAY పథకాన్ని పర్యటక అభివృద్ధి కోసం చేపట్టారు.

బి) HRIDAY పథకం కింద రూ. 1500 కోట్లు ఖర్చు చేయనున్నారు.

సి) HRIDAY పథకం కింద ఎంపికైన 12 నగరాల్లో వరంగల్, అమరావతి కూడా ఉన్నాయి.

డి) ఈ పథకం కింద అయ్యే ఖర్చును పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది.

**26.** AMRUT పథకానికి సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

1) JNNURM పథకాన్ని AMRUT గా మార్చారు.

2) ఈ పథకం కింద రూ. 50,000 కోట్లతో 500 నగరాలు/ పట్టణాలను అభివృద్ధి చేయనున్నారు.

3) ఈ పథకం కింద కేంద్ర సహాయాన్ని మూడు విడతలుగా (20 : 40 : 40) గా అందించనున్నారు.

4) ఈ పథకానికి అయ్యే ఖర్చు మొత్తం కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది.

ఎ) 1, 2, 3 బి) 2, 3, 4 సి) 1, 2 డి) అన్నీ

## జవాబులు

**1-డి; 2-సి; 3-డి; 4-సి; 5-డి; 6-ఎ; 7-డి; 8-బి; 9-ఎ; 10-డి; 11-సి; 12-డి; 13-ఎ; 14-సి; 15-డి; 16-సి; 17-డి; 18-బి; 19-డి; 20-ఎ; 21-డి; 22-ఎ; 23-డి; 24-సి; 25-బి; 26-ఎ.**

**రచయిత: డాక్టర్ ఆడెపు వెంకటరమణ**

www.eenadupratibha.net
www.eenadupratibha.net

# ఇండియన్ ఎకానమీ

## భారత ఆర్థిక వ్యవస్థ

**1.** ప్రపంచ అభివృద్ధి నివేదిక (2015) ప్రకారం భారతదేశ తలసరి ఆదాయం ఎంత?

ఎ) $ 1955 బి) $ 1595 సి) $ 1759 డి) $ 1459

**2.** 'సామ్యవాదరీతి సమాజ స్థాపన' లక్ష్యంగా ఎన్నో ప్రణాళికలో పేర్కొన్నారు?

ఎ) మొదటి ప్రణాళిక బి) రెండో ప్రణాళిక

సి) ఎనిమిదో ప్రణాళిక డి) తొమ్మిదో ప్రణాళిక

**3.** భారత ఆర్థిక వ్యవస్థ లక్షణాలకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) అల్ప తలసరి ఆదాయం బి) అధిక జనాభా

సి) అధిక వ్యవసాయాధారితం డి) అధిక మూలధన సంచయనం

**4.** NSSO అంచనాల ప్రకారం కిందివాటిలో సరైంది ఏది?

ఎ) 39% దిగువ గ్రామీణ కుటుంబాలు మొత్తం గ్రామీణ సంపదలో 5% కలిగి ఉన్నాయి.

బి) 8% ఎగువ గ్రామీణ కుటుంబాలు 46% సంపదను కలిగి ఉన్నాయి.

సి) ఆదాయ అసమానతలు గ్రామీణ ప్రాంతాల్లో కంటే పట్టణ ప్రాంతాల్లో మరింత ఎక్కువ.

డి) పైవన్నీ

**5.** భారతదేశ స్థూల దేశీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత?

ఎ) 14.7% బి) 18.7% సి) 17.4% డి) 19.4%

**6.** భారతదేశంలో 2001 – 11 మధ్యకాలంలో జనాభా పెరుగుదల శాతం ఎంత?

ఎ) 17.6% బి) 20.1% సి) 11.7% డి) 22.4%

**7.** 2014 – 15లో స్థూల దేశీయ పెట్టుబడి ఎంత?

ఎ) 34.2% బి) 43.2% సి) 23.4% డి) 32.4%

**8.** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న జనాభా శాతాలను వరుసగా పేర్కొనండి.

ఎ) 69, 31 బి) 61, 39 సి) 59, 41 డి) 71, 29

**9.** 2014 – 15లో Gross Value Addition (GVA)లో సేవారంగం వాటా ఎంత?

ఎ) 57.0% బి) 54.7% సి) 55.2% డి) 50.7%

**10.** 2014 – 15లో జరిగిన మొత్తం విద్యుత్ ఉత్పత్తి (1048.67 బిలియన్ కిలోవాట్లు) లో వివిధ మార్గాల ద్వారా జరిగిన ఉత్పత్తిని సరిగా జతపరచండి.

1) థర్మల్ A) 36.10 బిలియన్ కి.వా.

2) హైడ్రో B) 878.32 బిలియన్ కి.వా.

3) న్యూక్లియర్ C) 129.24 బిలియన్ కి.వా.

ఎ) 1-A, 2-B, 3-C బి) 1-B, 2-C, 3-A

సి) 1-C, 2-A, 3-B డి) 1-B, 2-A, 3-C

**11.** కిందివాటిలో సంప్రదాయేతర ఇంధన వనరులు ఏవి?

ఎ) పవన విద్యుత్ బి) బయోమాస్ సి) సౌర విద్యుత్ డి) అన్నీ

**12.** భారతదేశంలో రైల్వేలైన్లు ఎన్ని కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయి?

ఎ) 66,030 కి.మీ. బి) 56,300 కి.మీ. సి) 76,500 కి.మీ. డి) 51,273 కి.మీ.

**13.** కిందివాటిలో సరైన జత ఏది?

1) మీటర్ గేజ్ – 4,908 కి.మీ.

2) నారోగేజ్ – 58,825 కి.మీ.

3) బ్రాడ్‌గేజ్ – 2,297 కి.మీ.

ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే సి) 3 మాత్రమే డి) అన్నీ సరైనవే

**14.** భారతదేశ రోడ్లకు సంబంధించి కిందివాటిలో సరైనవి ఏవి?

1) 52.32 లక్షల కి.మీ. రహదారులతో భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద నెట్‌వర్క్‌ను కలిగి ఉంది.

2) రోడ్ల ద్వారా 87.4% ప్రయాణికుల రవాణా, 65% సరుకు రవాణా జరుగుతోంది.

3) జాతీయ రహదారులు మొత్తం రోడ్లలో 2 శాతమే అయినా 40% రవాణాకు ఉపకరిస్తున్నాయి.

ఎ) 1, 2 మాత్రమే బి) 2, 3 మాత్రమే సి) 1, 3 మాత్రమే డి) అన్నీ

**15.** వివిధ రకాల రహదారులు, వాటి వ్యాప్తిని సరిగా జతపరచండి.

1) జాతీయ రహదారులు A) 1,48,256 కి.మీ.

2) రాష్ట్ర రహదారులు B) 1,00,475 కి.మీ.

3) ఇతర రహదారులు C) 49,83,579 కి.మీ.

ఎ) 1-B, 2-A, 3-C బి) 1-A, 2-B, 3-C

సి) 1-C, 2-B, 3-A డి) 1-B, 2-C, 3-A

**16.** అరవింద్ సుబ్రమణియన్ కమిటీ కింది ఏ అంశంపై నివేదిక సమర్పించింది?

ఎ) మౌలిక సదుపాయాల కల్పన బి) వస్తుసేవల పన్ను (GST)

సి) రవాణా సౌకర్యాలు డి) ఇంధన వనరులు

**17.** కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) ప్రధానమంత్రి 2015 నవంబరు 5న బంగారానికి సంబంధించి 4 పథకాలు ప్రవేశపెట్టారు.

బి) Gold Manetization Scheme (GMS) ను 1999 నాటి Gold Deposit Scheme స్థానంలో ప్రవేశపెట్టారు.

సి) ఈ పథకం కింద బంగారం డిపాజిట్లకు ఎలాంటి గరిష్ఠ పరిమితి లేదు.

డి) ఈ పథకం కింద సేకరించిన బంగారానికి బ్యాంకులు నాలుగు శాతం వార్షిక వడ్డీని ఇస్తాయి.

**18.** ఆర్థిక సంఘాలు – వాటి ఛైర్మన్‌లను జతపరచండి.

1) పదకొండో ఆర్థిక సంఘం A) విజయ్ కేల్కర్

2) పన్నెండో ఆర్థిక సంఘం B) ఎ.ఎం. ఖుస్రో

3) పదమూడో ఆర్థిక సంఘం C) వై.బి. రెడ్డి

4) పద్నాలుగో ఆర్థిక సంఘం D) రంగరాజన్

ఎ) 1-A, 2-B, 3-C, 4-D బి) 1-B, 2-D, 3-A, 4-C

సి) 1-C, 2-A, 3-B, 4-D డి) 1-D, 2-C, 3-A, 4-B

**19.** 2016 – 17 బడ్జెట్‌కు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

ఎ) ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ 2016 ఫిబ్రవరి 28న పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

బి) 2016 – 17 సంవత్సరానికి రూ. 19.78 లక్షల కోట్లతో బడ్జెట్‌ను ప్రతిపాదించారు.

సి) ఈ బడ్జెట్‌లో పట్టణ భారత అభివృద్ధిపై దృష్టిసారించారు.

డి) వచ్చే అయిదేళ్లలో రోజువారీ శ్రామికుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు.

**20.** 2016 – 17 బడ్జెట్ అంచనాల ప్రకారం GDPలో కోశ లోటు శాతం ఎంత?

ఎ) 3.9% బి) 3.5% సి) 2.5% డి) 2.3%

**21.** 2015 – 16 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ సాధించిన వృద్ధిరేటు ఎంత?

ఎ) 6.7% బి) 8.7% సి) 7.6% డి) 5.7%

**22.** ప్రస్తుతం భారతదేశ విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఎంత?

ఎ) 530 బిలియన్ డాలర్లు బి) 460 బిలియన్ డాలర్లు

సి) 350 బిలియన్ డాలర్లు డి) 640 బిలియన్ డాలర్లు

**23.** 2016 – 17 రైల్వే బడ్జెట్‌కు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) రైల్వే మంత్రి సురేశ్‌ప్రభు ఫిబ్రవరి 25న రైల్వే బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు.

బి) ప్రయాణికులు, సరుకుల రవాణా ఛార్జీలను 2% పెంచాలని ప్రతిపాదించారు.

సి) రైల్వేల ఆదాయాన్ని రూ. 1,84,820 కోట్లుగా అంచనా వేశారు.

డి) రద్దీ మార్గాల్లో ఉదయ్ ఎక్స్‌ప్రెస్ (డబుల్ డెక్కర్) రైలును ప్రతిపాదించారు.

**24.** 2011 జనాభా లెక్కల ప్రకారం మొత్తం పనిచేస్తున్న వ్యక్తుల సంఖ్య ఎంత?

ఎ) 40.71 మిలియన్లు బి) 48.17 మిలియన్లు సి) 44.6 మిలియన్లు డి) 42.4 మిలియన్లు

**25.** ఉత్పత్తి కారకాల దృష్ట్యా GDP కి బదులు కింది ఏ లెక్కింపును ప్రతిపాదించారు?

ఎ) GVA at basic prices బి) GVA at market prices

సి) GVA at factor prices డి) ఏదీకాదు

**26.** NITI ఆయోగ్‌ను విస్తరించండి.

ఎ) National Industrial Transport India – Aayog

బి) National Institute for Technological India – Aayog

సి) National Institute for Transforming India – Aayog

డి) National Industrial Transforming India – Aayog

**27.** NITI ఆయోగ్ మొదటి ఉపాధ్యక్షులుగా ఎవరు నియమితులయ్యారు?

ఎ) వివేక్ దేబ్‌రాయ్ బి) అరవింద్ పనగారియా

సి) రమేష్ చంద్ డి) వి. కె. సారస్వత్

**28.** కిందివాటిలో NITI ఆయోగ్ లక్ష్యం కానిది ఏది?

ఎ) దేశాభివృద్ధికి ప్రాధాన్యతలను, రంగాలను, వ్యూహాలను రూపొందించడం

బి) సహకార సమాఖ్య దిశగా చొరవ తీసుకోవడం

సి) గ్రామ స్థాయి నుంచి అభివృద్ధికి విధానాలు రూపకల్పన చేయడం

డి) స్వల్పకాలిక వ్యూహాలను రూపొందించడం

**29.** ప్రపంచ జనాభాలో చైనా, భారత్, అమెరికాల జనాభా శాతాలను వరుసగా పేర్కొనండి.

ఎ) 19.4, 17.7, 4.5
బి) 19.4, 17.5, 14.5
సి) 19.4, 14.5, 10.5
డి) 17.5, 14.5, 10.5

**30.** భారతదేశంలో వివిధ సంవత్సరాల్లో అక్షరాస్యతా రేట్లను జతపరచండి.

| | |
|---|---|
| 1) 1951 | A) 43.57 |
| 2) 1981 | B) 73.00 |
| 3) 2001 | C) 18.30 |
| 4) 2011 | D) 64.84 |

ఎ) 1-A, 2-B, 3-C, 4-D
బి) 1-D, 2-C, 3-B, 4-A
సి) 1-B, 2-D, 3-A, 4-C
డి) 1-C, 2-A, 3-D, 4-B

**సూచనలు: ప్రశ్నలు 31 నుంచి 40 వరకు:** ప్రతి ప్రశ్నలో A, R అనే రెండు వ్యాఖ్యలు ఉన్నాయి. వాటి మధ్య సంబంధాన్ని పరిశీలించి కింది విధంగా జవాబులు గుర్తించండి.

ఎ) A సరైంది, R కూడా సరైంది, A కి R సరైన కారణం.
బి) A, R సరైనవి, కానీ A కి R సరైన కారణం కాదు.
సి) A సరైంది కానీ R సరైంది కాదు.
డి) A సరికాదు కానీ R సరైంది.

**31.** **A:** భారత్‌లో తలసరి భూమి లభ్యత చాలా తక్కువ.
**R:** భారత్‌లో హెక్టారుకు శ్రామికుల ఉపయోగితా సగటు ఎక్కువ.

**32.** **A:** భారతదేశ జనాభా ప్రపంచ జనాభాలో 17.7 శాతం ఉంది.
**R:** భారతదేశ విస్తీర్ణం ప్రపంచ విస్తీర్ణంలో 2.42 శాతం మాత్రమే.

**33.** **A:** భారతదేశంలో పొదుపు తక్కువ.
**R:** భారతదేశంలో తలసరి ఆదాయం తక్కువ, వినియోగ వ్యయం ఎక్కువ.

**34.** **A:** భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి వేగం చాలా ఎక్కువ.
**R:** భారీ పారిశ్రామికీకరణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తక్కువ.

**35.** **A:** విదేశీ పెట్టుబడుల ప్రవాహం, ఎగుమతులు, ఉద్యోగితలో సేవారంగం గణనీయ వాటాను కలిగి ఉంది.
**R:** భారతదేశంలో సేవారంగం CAGR 9 శాతంతో వేగంగా వృద్ధి చెందుతోంది.

**36.** **A:** భారతదేశం పేదదేశం ఎందుకంటే అది పేదది.
**R:** భారత్‌లో పేదరిక విషవలయాల సాంద్రత ఛేదించలేనంతగా ఉంది.

**37.** **A:** భారత ఆర్థిక వ్యవస్థలో శ్రామికుల గమనశీలత తక్కువ.
**R:** భారత శ్రామికుల్లో ప్రత్యేకీకరణ ఎక్కువగా ఉంటుంది.

**38.** **A:** భారత్‌లో రవాణా సౌకర్యాలు మారుమూల ప్రాంతాలకు విస్తరించి లేవు.
**R:** భారత్‌లో పారిశ్రామికాభివృద్ధి అన్ని ప్రాంతాలకు సమంగా విస్తరించలేదు.

**39.** **A:** సంప్రదాయ సామాజిక ధోరణులు ఆర్థికాభివృద్ధిపై అనుకూల ప్రభావాన్ని చూపుతాయి.
**R:** సామాజిక ఆచారాలు, వ్యవహారాలు అనుత్పాదక వ్యయాన్ని పెంచుతాయి.

**40.** **A:** భారతదేశంలో టెలీసాంద్రత 2004 (7.02%) నాటితో పోలిస్తే 2016 (82.89%) నాటికి గణనీయంగా పెరిగింది.

**R:** మొత్తం టెలిఫోన్ (బేసిక్, మొబైల్) వినియోగదారుల సంఖ్య 2004 (76.5 మిలియన్లు) నాటితో పోలిస్తే 2015 (1051.88 మిలియన్లు) నాటికి పెరిగింది.

**41.** భారత జనాభా విధానం – 2000 ప్రకారం ఏ సంవత్సరం నాటికి జనాభా స్థిరీకరణ సాధించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు?

ఎ) 2025 బి) 2035 సి) 2045 డి) 2055

**42.** సామాజిక, ఆర్థిక, కులగణన – 2011 ప్రకారం దేశంలో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి?

ఎ) 243.95 మిలియన్ బి) 324.59 మిలియన్

సి) 432.63 మిలియన్ డి) 295.43 మిలియన్

**43.** సొంత వ్యవసాయ భూమి లేని గ్రామీణ కుటుంబాల శాతం?

ఎ) 62.55% బి) 26.55% సి) 33.65% డి) 56.25%

**44.** అధిక జనాభా ఉన్న రాష్ట్రాలను వరుసగా పేర్కొనండి.

ఎ) ఉత్తర్ ప్రదేశ్, పశ్చిమ్ బంగ, బిహార్, మహారాష్ట్ర

బి) ఉత్తర్ ప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్, పశ్చిమ్ బంగ

సి) ఉత్తర్ ప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, పశ్చిమ్ బంగ

డి) ఉత్తర్ ప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ్ బంగ, బిహార్

## జవాబులు

1–బి; 2–బి; 3–డి; 4–డి; 5–సి; 6–ఎ; 7–ఎ; 8–ఎ; 9–డి; 10–బి; 11–డి; 12–ఎ; 13–ఎ; 14–డి; 15–ఎ; 16–బి; 17–డి; 18–బి; 19–బి; 20–బి; 21–సి; 22–సి; 23–బి; 24–బి; 25–ఎ; 26–సి; 27–బి; 28–డి; 29–ఎ; 30–డి; 31–ఎ; 32–బి; 33–ఎ; 34–డి; 35–ఎ; 36–ఎ; 37–సి; 38–ఎ; 39–డి; 40–ఎ; 41–సి; 42–ఎ; 43–డి; 44–బి.

**రచయిత: డాక్టర్ ఆడెపు వెంకటరమణ**

www.eenadupratibha.net

# ఇండియన్ ఎకానమీ

## భారత ఆర్థిక వ్యవస్థ – లక్షణాలు

**1.** 2016 – 17 అమ్మకపు సీజన్‌లో గోధుమ (2015 – 16 రబీ పంట)కు ప్రకటించిన కనీస మద్దతు ధర ఎంత?

ఎ) రూ. 1,525 బి) రూ. 1,475 సి) రూ. 1,575 డి) రూ. 1,625

**2.** 2015 – 16 ఖరీఫ్ కాలంలో వివిధ పంటలకు (ఒక క్వింటాలుకి) ప్రకటించిన కనీస మద్దతు ధరలను జతపరచండి.

| | |
|---|---|
| I) వరి (సాధారణ రకం) | A) రూ. 3,800 |
| II) జొన్న | B) రూ. 1,410 |
| III) పొద్దుతిరుగుడు గింజలు | C) రూ. 4,100 |
| IV) పత్తి (పొడవు పింజ) | D) రూ. 1,325 |

ఎ) I-B, II-D, III-A, IV-C బి) I-B, II-C, III-D, IV-A

సి) I-C, II-D, III-B, IV-A డి) I-C, II-D, III-A, IV-B

**3.** 2015 – 16 నాటికి భారతదేశ విదేశీ వ్యాపారానికి సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

I) ఎగుమతులు: 261.14 బిలియన్ డాలర్లు

II) దిగుమతులు: 379.50 బిలియన్ డాలర్లు

III) వ్యాపార శేషం: (–) 118.46 బిలియన్ డాలర్లు

ఎ) I, III సరైనవి బి) II, III సరైనవి సి) I, II సరైనవి డి) అన్నీ సరైనవే

**4.** 2016 ఏప్రిల్ 1 నాటికి మొత్తం విదేశీ మారక నిల్వలు ఎంత?

ఎ) 395.7 బిలియన్ డాలర్లు బి) 379.5 బిలియన్ డాలర్లు

సి) 359.7 బిలియన్ డాలర్లు డి) 305.9 బిలియన్ డాలర్లు

**5.** 2014 – 15 నాటి విదేశీ వ్యాపారానికి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) మొత్తం ఎగుమతుల్లో ముడిచమురు, పెట్రోలియం వాటా 25.7 శాతం.

బి) భారతదేశంతో విదేశీ వ్యాపారం అధికంగా ఉన్న దేశం చైనా.

సి) ప్రపంచ ఎగుమతుల్లో భారతదేశం వాటా 1.6 శాతం.

డి) ప్రపంచ దిగుమతుల్లో భారతదేశం వాటా 2.3 శాతం.

**6.** 2015 మార్చి 31 నాటికి భారతదేశంలో ఉన్న మొత్తం రైలుమార్గాల పొడవు ఎంత?

ఎ) 60630 కి.మీ. బి) 66030 కి.మీ.

సి) 56360 కి.మీ. డి) 53630 కి.మీ.

**7.** భారత రైల్వేలకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది? (2015 మార్చి 31 నాటికి)

ఎ) భారత రైల్వేలు ఆసియాలో ప్రథమ, ప్రపంచంలో ద్వితీయ స్థానంలో ఉన్నాయి.

బి) భారత రైల్వేల్లో అతిపెద్ద రైల్వేజోన్ – ఉత్తర రైల్వే

సి) విద్యుదీకరణ జరిగిన రైలు మార్గాలు 22224 కి.మీ.

డి) రైలు మార్గాల్లో విద్యుదీకరణ జరిగిన మార్గాలు 30.66 శాతం

**8.** భారతదేశంలో రోడ్డు రవాణాకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) భారతదేశంలోని మొత్తం రోడ్డు మార్గాలు 52.32 లక్షల కి.మీ.

బి) పొడవైన జాతీయ రహదారి NH – 5.

సి) అత్యధిక పొడవైన రోడ్డు మార్గాలున్న రాష్ట్రం రాజస్థాన్.

డి) మొత్తం జాతీయ రహదారుల పొడవు 100475 కి.మీ.

**9.** 2016 జూన్ 7 నాటికి కింది రేట్లలో సరికానిది ఏది?

ఎ) బ్యాంక్ రేటు: 9 శాతం బి) నగదు నిల్వల నిష్పత్తి: 4 శాతం

సి) రెపోరేటు: 6.5 శాతం డి) రివర్స్ రెపోరేటు: 6.0 శాతం

**10.** 2015 డిసెంబరు చివరి నాటికి భారతదేశ విదేశీ రుణం ఎంత?

ఎ) 480.2 బిలియన్ డాలర్లు బి) 420.8 బిలియన్ డాలర్లు

సి) 380.2 బిలియన్ డాలర్లు డి) 320.8 బిలియన్ డాలర్లు

**11.** కిందివాటిలో సరైంది ఏది?

I) భారతదేశ మొత్తం రుణాల్లో దీర్ఘకాలిక విదేశీ రుణం 83 శాతం.

II) దీర్ఘకాలిక విదేశీ రుణం 398.6 బిలియన్ డాలర్లు.

III) స్వల్పకాలిక విదేశీ రుణం 81.6 బిలియన్ డాలర్లు.

IV) భారతదేశ మొత్తం రుణాల్లో స్వల్పకాలిక విదేశీ రుణం వాటా 17 శాతం.

ఎ) I, II, III సరైనవి బి) II, III, IV సరైనవి సి) I, IV సరైనవి డి) అన్నీ సరైనవే

**12.** 2015 జూన్ నాటికి జీడీపీలో విదేశీ రుణాల శాతం ఎంత?

ఎ) 20 శాతం బి) 24 శాతం సి) 33 శాతం డి) 41 శాతం

**13.** 2000 ఏప్రిల్ – 2015 డిసెంబరు నాటికి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (FDI)?

ఎ) 408.676 బిలియన్ డాలర్లు బి) 323.912 బిలియన్ డాలర్లు

సి) 444.29 బిలియన్ డాలర్లు డి) 179.322 బిలియన్ డాలర్లు

**14.** అభివృద్ధి బ్యాంకులు, అవి స్థాపించిన సంవత్సరాల ఆధారంగా సరిగా జతపరచనిది ఏది?

ఎ) NABARD – 1982 బి) NHB – 1988

సి) SIDBI – 1998 డి) EXIM Bank – 1982

**15.** అభివృద్ధి బ్యాంకులు, వాటి ప్రధాన కార్యాలయాల సరైన జతను గుర్తించండి.

ఎ) NABARD – న్యూదిల్లీ బి) NHB – ముంబయి

సి) SIDBI – లఖ్‌నవూ డి) EXIM Bank – కోల్‌కతా

**16.** అత్యధిక విదేశీ మారకద్రవ్యాన్ని ఆకర్షిస్తున్న తొలి రెండు రంగాలు ఏవి?

ఎ) సేవారంగం, విద్యుచ్ఛక్తి బి) సేవారంగం, టెలికమ్యూనికేషన్లు

సి) టెలికమ్యూనికేషన్లు, విద్యుచ్ఛక్తి డి) టెలికమ్యూనికేషన్లు, సేవారంగం

**17.** 2015 జూన్ 30 నాటికి భారత్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న విదేశీ బ్యాంకు శాఖలు ఎన్ని?

ఎ) 233 బి) 333 సి) 420 డి) 286

**18.** పన్నెండో ప్రణాళికా పెట్టుబడిలో ప్రభుత్వరంగ వాటా ఎంత?

ఎ) రూ. 76,69,807 కోట్లు  బి) రూ. 36,76,936 కోట్లు

సి) రూ. 57,69,663 కోట్లు  డి) రూ. 46,78,970 కోట్లు

**19.** 1980 ఏప్రిల్‌లో ఎన్ని బ్యాంకులను జాతీయం చేశారు?

ఎ) 14  బి) 5  సి) 6  డి) 8

**20.** 'సుకన్య సమృద్ధి యోజన'ను ఎప్పుడు ప్రారంభించారు?

ఎ) 2015 జనవరి 22  బి) 2014 జనవరి 22  సి) 2016 జనవరి 22  డి) 2015 జనవరి 21

**21.** భారతదేశ జనాభాలో గ్రామీణ జనాభా శాతం ఎంత?

ఎ) 72.8  బి) 68.8  సి) 31.2  డి) 62.8

**22.** 2001 – 11 మధ్య కాలంలో భారతదేశంలో నికర జనాభా పెరుగుదల ఎంత?

ఎ) 16.91 కోట్లు  బి) 19.18 కోట్లు  సి) 18.19 కోట్లు  డి) 15.21 కోట్లు

**23.** 2001 – 11 మధ్య కాలంలో భారతదేశంలో జనాభా పెరుగుదల శాతం ఎంత?

ఎ) 14.7  బి) 15.7  సి) 16.7  డి) 17.7

**24.** 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జన సాంద్రత ఎంత?

ఎ) 382 /చ.కి.మీ  బి) 328 /చ.కి.మీ  సి) 338 /చ.కి.మీ  డి) 356 /చ.కి.మీ

**25.** 2011 జనాభా లెక్కల ప్రకారం స్త్రీ, పురుష నిష్పత్తి ఎంత?

ఎ) 913 : 1000  బి) 943 : 1000  సి) 934 : 1000  డి) 953 : 1000

**26.** 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో పురుషుల అక్షరాస్యతా శాతం ఎంత?

ఎ) 73.0  బి) 66.2  సి) 80.9  డి) 78.6

**27.** 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో స్త్రీల అక్షరాస్యత శాతం ఎంత?

ఎ) 64.2  బి) 73.0  సి) 56.4  డి) 64.6

**28.** 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో అక్షరాస్యతా శాతం ఎంత?

ఎ) 64.6  బి) 80.9  సి) 73.0  డి) 78.2

**29.** ద్రవ్యోల్బణాన్ని లెక్కించడానికి ఉపయోగించే టోకు ధరల సూచిక (WPI – Whole Sale Price Index) లో అధిక భారం (weightage) కలిగి ఉన్న అంశాలు ఏవి?

ఎ) శక్తి, ఇంధనం  బి) తయారైన వస్తువులు

సి) ఆహార వస్తువులు  డి) ఆహారేతర వస్తువులు

**30.** WPI టోకు ధరల సూచికలో తయారీ వస్తువులకు ఇచ్చిన భారం ఎంత శాతం?

ఎ) 65%  బి) 72%  సి) 52%  డి) 58%

**31.** WPI లో ఆహారేతర వస్తువులకు ఇచ్చిన భారం (weightage) ఎంత శాతం?

ఎ) 65%  బి) 55%  సి) 24.3%  డి) 20.1%

**32.** 12వ ప్రణాళిక వృద్ధి రేటు లక్ష్యం ఎంత శాతం?

ఎ) 7  బి) 6.5  సి) 8  డి) 8.5

**33.** ఇప్పటి వరకు అతి తక్కువ వృద్ధి రేటు (2.5%) ను సాధించిన పంచవర్ష ప్రణాళిక ఏది?

ఎ) మొదటి ప్రణాళిక బి) రెండో ప్రణాళిక సి) మూడో ప్రణాళిక డి) నాలుగో ప్రణాళిక

**34.** ఇప్పటి వరకు అత్యధిక వృద్ధి రేటు (7.9%) ను సాధించిన పంచవర్ష ప్రణాళిక ఏది?

ఎ) 8వ బి) 9వ సి) 10వ డి) 11వ

**35.** ఆర్థిక సంఘం ఏర్పాటును ఎన్నో రాజ్యాంగ అధికరణం నిర్దేశిస్తోంది?

ఎ) 380 బి) 280 సి) 180 డి) 268

**36.** 14వ ఆర్థిక సంఘం ఛైర్మన్ ఎవరు?

ఎ) కె.సి. నియోగి బి) సి. రంగరాజన్ సి) సి. విజయ్ కేల్కర్ డి) వై. వి. రెడ్డి

**37.** కిందివాటిలో ఏ పన్ను ద్వారా అత్యధిక ఆదాయం వస్తోంది?

ఎ) కార్పొరేషన్ పన్ను బి) ఆదాయ పన్ను సి) కస్టమ్స్ పన్ను డి) సేవా పన్ను

**38.** కేంద్ర ప్రభుత్వ ఆదాయంలో ఆదాయపు పన్ను ద్వారా ఎంత శాతం ఆదాయం లభిస్తోంది?

ఎ) 14 శాతం బి) 16 శాతం సి) 22 శాతం డి) 18 శాతం

**39.** కేంద్ర ప్రభుత్వ చెల్లింపుల్లో కింది ఏ అంశంపై అత్యధిక చెల్లింపులు చేస్తున్నారు?

ఎ) కేంద్ర ప్రణాళిక

బి) రక్షణ

సి) సబ్సిడీలు

డి) పన్నులు, ఇతర ఆదాయంలో రాష్ట్రాలకు చెల్లించాల్సిన వాటా

**40.** కేంద్ర బడ్జెట్‌లో రక్షణపై చేస్తున్న వ్యయ శాతం ఎంత?

ఎ) 12% బి) 10% సి) 19% డి) 14%

**41.** 2014 – 15లో దేశంలోని మొత్తం ఆహారధాన్యాల ఉత్పత్తి ఎంత? (మిలియన్ టన్నుల్లో)

ఎ) 265 బి) 252 సి) 230 డి) 225

## జవాబులు

**1–ఎ; 2–ఎ; 3–డి; 4–సి; 5–ఎ; 6–బి; 7–డి; 8–బి; 9–ఎ; 10–ఎ; 11–డి; 12–బి; 13–ఎ; 14–సి; 15–సి; 16–బి; 17–బి; 18–ఎ; 19–సి; 20–ఎ; 21–బి; 22–సి; 23–డి; 24–ఎ; 25–బి; 26–సి; 27–డి; 28–సి; 29–బి; 30–ఎ; 31–బి; 32–సి; 33–సి; 34–డి; 35–బి; 36–డి; 37–ఎ; 38–ఎ; 39–డి; 40–బి; 41–బి.**

**రచయిత: డా॥ ఆడెపు వెంకటరమణ**

www.eenadupratibha.net

# ఇండియన్ ఎకానమీ

## భారత ఆర్థిక వ్యవస్థ – లక్షణాలు

**1.** భారతదేశ మొత్తం విస్తీర్ణం ఎంత?

ఎ) 3287263 చ.కి.మీ. బి) 3827263 చ.కి.మీ.

సి) 3782263 చ.కి.మీ. డి) 3687223 చ.కి.మీ.

**2.** భారతదేశ సముద్ర తీరరేఖ పొడవు ఎంత?

ఎ) 8181 కి.మీ. బి) 8118 కి.మీ. సి) 8282 కి.మీ. డి) 8383 కి.మీ.

**3.** కిందివాటిలో సరైంది ఏది?

ఎ) ప్రపంచ విస్తీర్ణంలో భారతదేశ విస్తీర్ణం 2.24 శాతం. అధిక విస్తీర్ణం ఉన్న దేశాల్లో ఏడో స్థానంలో ఉంది.

బి) ప్రపంచ విస్తీర్ణంలో భారతదేశ విస్తీర్ణం 2.42 శాతం. అధిక విస్తీర్ణం ఉన్న దేశాల్లో ఆరో స్థానంలో ఉంది.

సి) ప్రపంచ విస్తీర్ణంలో భారతదేశ విస్తీర్ణం 2.24 శాతం. అధిక విస్తీర్ణం ఉన్న దేశాల్లో ఏడో స్థానంలో ఉంది.

డి) ప్రపంచ విస్తీర్ణంలో భారతదేశ విస్తీర్ణం 2.42 శాతం. అధిక విస్తీర్ణం ఉన్న దేశాల్లో ఏడో స్థానంలో ఉంది.

**4.** భారతదేశంలో విస్తీర్ణపరంగా పెద్ద, చిన్న రాష్ట్రాలు ఏవి?

ఎ) రాజస్థాన్, సిక్కిం బి) మహారాష్ట్ర, గోవా సి) రాజస్థాన్, గోవా డి) మహారాష్ట్ర, సిక్కిం

**5.** కిందివాటిలో సరైనవి ఏవి?

I. భారతదేశంలో అడవులు, వృక్షసంపద 794245 చ.కి.మీ. వ్యాపించి ఉంది.

II. భారతదేశ విస్తీర్ణంలో అడవులు, వృక్ష సంపద 24.16 శాతం వ్యాపించి ఉంది.

III. భారతదేశంలో అడవులు 701673 చ.కి.మీ. వ్యాపించి ఉన్నాయి.

IV. భారతదేశ విస్తీర్ణంలో అడవులు 21.34 శాతం వ్యాపించి ఉన్నాయి.

ఎ) I, II, III సరైనవి బి) II, III సరైనవి సి) I, IV సరైనవి డి) అన్నీ సరైనవే

**6.** 2012 – 13 సంవత్సరం నాటి వివరాల ప్రకారం మన దేశానికి సంబంధించిన కింది అంశాలను జతపరచండి.

I. సాగుయోగ్యమైన భూమి A) 139.93 మి.హె.

II. సాగులో ఉన్న భూమి B) 155.21 మి.హె.

III. నికరంగా సాగు చేసిన భూమి C) 181.95 మి.హె.

ఎ) I-A, II-B, III-C బి) I-B, II-C, III-A సి) I-C, II-B, III-A డి) I-A, II-C, III-B

**7.** కిందివాటిలో సరైనవి ఏవి?

I. భారతదేశంలో 2012 – 13 లెక్కల ప్రకారం నీటిపారుదల సౌకర్యాలు ఉన్న భూమి 92.57 మి.హె.

II. మొత్తం సాగుచేసిన భూమిలో నీటిపారుదల సౌకర్యాలు ఉన్న భూమి 47.6 శాతం

III. నికర సాగు భూమిలో వర్షాధారమైంది 52.4 శాతం

IV. 2013 – 14లో భారతదేశంలో ఆహార ధాన్యాలను పండించిన భూమి 125.04 మి.హె.

ఎ) I, II, III సరైనవి బి) I, III, IV సరైనవి

సి) ఏవీ సరైనవి కావు డి) అన్నీ సరైనవి

**8.** 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జనాభా ఎంత?

ఎ) 121.08 కోట్లు　　బి) 112.80 కోట్లు

సి) 112.08 కోట్లు　　డి) 121.80 కోట్లు

**9.** 2011 జనాభా గణన ప్రకారం కింది అంశాలను జతపరచండి.

I. దశాబ్ద జనాభావృద్ధి రేటు (2001 – 11)　　A) 31.8 శాతం

II. గ్రామీణ జనాభావృద్ధి రేటు　　B) 17.7 శాతం

III. పట్టణ జనాభావృద్ధి రేటు　　C) 17.5 శాతం

IV. ప్రపంచ జనాభాలో భారత జనాభా శాతం　　D) 12.3 శాతం

ఎ) I-A, II-B, III-C, IV-D　　బి) I-C, II-A, III-B, IV-D

సి) I-B, II-D, III-A, IV-C　　డి) I-D, II-C, III-B, IV-A

**10.** కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) భారతదేశంలో 2011లో మొత్తం గ్రామీణ జనాభా 83.37 కోట్లు

బి) 2011లో భారతదేశంలో మొత్తం పట్టణ జనాభా 37.71 కోట్లు

సి) మొత్తం దేశ జనాభాలో గ్రామీణ జనాభా 68.84%

డి) మొత్తం దేశ జనాభాలో పట్టణ జనాభా 36.11%

**11.** కిందివాటిలో సరైనవి ఏవి?

I. 2011 లెక్కల ప్రకారం భారతదేశంలో స్త్రీ, పురుష నిష్పత్తి: 943

II. 2011 లెక్కల ప్రకారం పిల్లల (0 – 6 సం॥) లింగ నిష్పత్తి: 919

III) కేరళ రాష్ట్రంలో లింగ నిష్పత్తి: 1084

ఎ) I, III సరైనవి　　బి) II, III సరైనవి

సి) I, II సరైనవి　　డి) అన్నీ సరైనవే

**12.** కిందివాటిని జతపరచండి.

I. భారత్‌లో మొత్తం శ్రామిక శక్తి (ప్రపంచ బ్యాంకు 2009 – 12 అంచనాల ప్రకారం)　　A) 48.43 కోట్లు

II. 2011 జనాభా లెక్కల ప్రకారం మొత్తం శ్రామికుల సంఖ్య　　B) 48.17 కోట్లు

III. పురుష శ్రామికుల సంఖ్య　　C) 33.18 కోట్లు

IV. మహిళా శ్రామికుల సంఖ్య　　D) 14.98 కోట్లు

ఎ) I-A, II-B, III-C, IV-D　　బి) I-B, II-C, III-D, IV-A

సి) I-C, II-D, III-A, IV-B　　డి) I-D, II-A, III-B, IV-C

**13.** 2011 లెక్కల ప్రకారం భారతదేశ జన సాంద్రత (చ.కి.మీ.) ఎంత?

ఎ) 328　　బి) 382　　సి) 336　　డి) 363

www.eenadupratibha.net

**14.** కింది అంశాలను జతపరచండి. (భారతదేశంలో ప్రతి వెయ్యి మంది జనాభాకు...)

| | |
|---|---|
| I. జనన రేటు | A) 49 |
| II. మరణ రేటు | B) 40 |
| III. శిశుమరణ రేటు (0 - 5 సంవత్సరాలు) | C) 21.3 |
| IV. నవజాత శిశువు మరణరేటు | D) 7.0 |

ఎ) I-A, II-B, III-C, IV-D  బి) I-C, II-A, III-B, IV-D

సి) I-B, II-C, III-A, IV-D  డి) I-C, II-D, III-A, IV-B

**15.** కిందివాటిలో సరైంది ఏది?

I. భారతదేశంలో సగటు ఆయుర్దాయం: 68.13 సంవత్సరాలు

II. భారత్‌లో పురుషుల సగటు ఆయుర్దాయం: 67.3 సంవత్సరాలు

III. భారత్‌లో స్త్రీల సగటు ఆయుర్దాయం: 69.6 సంవత్సరాలు

IV. భారత్‌లో స్త్రీల ఆయుర్దాయం కంటే పురుషుల ఆయుర్దాయమే ఎక్కువ.

ఎ) I, II, IV సరైనవి  బి) I, II, III సరైనవి

సి) I, III, IV సరైనవి  డి) II, III, IV సరైనవి

**16.** భారతదేశంలో 2011 లెక్కల ప్రకారం అక్షరాస్యతా శాతం ఎంత?

ఎ) 73%  బి) 80 %  సి) 64%  డి) 78%

**17.** కింది అంశాలను జతపరచండి. (2011 లెక్కల ప్రకారం భారతదేశంలో...)

| | |
|---|---|
| I. గ్రామీణ పురుషుల అక్షరాస్యత | A) 77.2 శాతం |
| II. గ్రామీణ మహిళల అక్షరాస్యత | B) 88.8 శాతం |
| III. పట్టణ పురుషుల అక్షరాస్యత | C) 57.9 శాతం |
| IV. పట్టణ మహిళల అక్షరాస్యత | D) 79.1 శాతం |

ఎ) I-A, II-C, III-B, IV-D  బి) I-A, II-B, III-C, IV-D

సి) I-B, II-C, III-D, IV-A  డి) I-C, II-D, III-B, IV-A

**18.** 2011 లెక్కల ప్రకారం భారతదేశంలో వివిధ మతాల జనాభా శాతాలకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) హిందూ మతం: 79.8 శాతం  బి) ముస్లిం మతం: 14.2 శాతం

సి) సిక్కు మతం: 7.1 శాతం  డి) క్రిస్టియన్ మతం: 2.3 శాతం

**19.** అత్యధిక శాతం ముస్లిం జనాభా ఉన్న రాష్ట్రం ఏది?

ఎ) ఉత్తర్ ప్రదేశ్  బి) జమ్మూ కశ్మీర్  సి) అసోం  డి) మహారాష్ట్ర

**20.** 2001 – 11 మధ్యకాలంలో ఏ మతస్థుల జనాభా అధిక వృద్ధిరేటును నమోదు చేసింది?

ఎ) హిందూ మతం  బి) ఇస్లాం మతం

సి) క్రిస్టియన్ మతం  డి) సిక్కు మతం

**21.** 2014 – 15లో దేశ జీడీపీలో వ్యవసాయ రంగ వాటా ఎంత? (2011 – 12 స్థిర ధరల్లో)

ఎ) 15.7 శాతం  బి) 17.5 శాతం  సి) 14.6 శాతం  డి) 18.6 శాతం

**22.** 2014 – 15లో దేశ జీడీపీలో పారిశ్రామిక రంగం వాటా ఎంత? (2011 – 12 స్థిర ధరల్లో)

ఎ) 31.8 శాతం
బి) 30.5 శాతం
సి) 38.1 శాతం
డి) 35 శాతం

**23.** 2014 – 15లో దేశ జీడీపీలో సేవారంగం వాటా ఎంత? (2011 – 12 స్థిర ధరల్లో)

ఎ) 56.7 శాతం
బి) 57.6 శాతం
సి) 50.7 శాతం
డి) 52 శాతం

**24.** కిందివాటిలో ఏ సంవత్సరాన్ని నూతన ఆధార సంవత్సరంగా నిర్ణయించారు?

ఎ) 2009 – 10
బి) 2014 – 15
సి) 2013 – 14
డి) 2011 – 12

**25.** కిందివాటిలో సరైనవి ఏవి? (2014 – 15 సవరించిన అంచనాల ప్రకారం)

I. ప్రస్తుత ధరల్లో జీడీపీ: 124.88 లక్షల కోట్లు

II. ప్రస్తుత ధరల్లో జీఎన్‌పీ: 123.41 లక్షల కోట్లు

III. ప్రస్తుత ధరల్లో ఎన్ఎన్‌పీ: 110.08 లక్షల కోట్లు

ఎ) I, II సరైనవి
బి) I, III సరైనవి
సి) II, III సరైనవి
డి) అన్నీ సరైనవి

**26.** 2014 – 15 నాటి ప్రస్తుత ధరల్లో తలసరి ఆదాయం ఎంత?

ఎ) రూ. 86,879
బి) రూ. 68,879
సి) రూ. 88,670
డి) రూ. 87,689

**27.** 2014 – 15 సవరించిన అంచనాల ప్రకారం స్థూల విలువ జమ (Gross Value Added – GVA) ఎంత? (2011 – 12 ధరల్లో)

ఎ) 104.38 లక్షల కోట్లు
బి) 97.27 లక్షల కోట్లు
సి) 105.52 లక్షల కోట్లు
డి) 112.14 లక్షల కోట్లు

**28.** 2014 – 15 నాటి పారిశ్రామిక ఉత్పత్తి సూచీ ఎంత?

ఎ) 123.9 బి) 132.9 సి) 186.3 డి) 168.3

**29.** 2014 – 15 నాటి వ్యవసాయ ఉత్పత్తి సూచీ ఎంత?

ఎ) 102.9 బి) 129.2 సి) 132.6 డి) 123.9

**30.** ప్రభుత్వ రంగానికి రిజర్వ్ చేసిన పరిశ్రమల సంఖ్య?

ఎ) 5 బి) 7 సి) 3 డి) 9

**31.** 2014 – 15లో దేశంలో మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తి ఎంత? (మిలియన్ టన్నుల్లో)

ఎ) 265 బి) 252 సి) 230 డి) 225

**32.** పంచదార, చెరకు ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచంలో ఎన్నో స్థానాన్ని ఆక్రమించింది?

ఎ) 1వ బి) 2వ సి) 3వ డి) 4వ

**33.** భారతదేశంలో ప్రధాన ఆహార పంట ఏది?

ఎ) గోధుమ

బి) వరి

సి) జొన్న

డి) పప్పుధాన్యాలు

**34.** 2014 – 15 నాటికి భారతదేశంలో ఆయా పంటల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రాలను జతపరచండి.

| | |
|---|---|
| I. గోధుమ | A) రాజస్థాన్ |
| II. వరి | B) మధ్యప్రదేశ్ |
| III. పప్పు ధాన్యాలు | C) పశ్చిమ్ బంగ |
| IV. ముతక ధాన్యాలు | D) ఉత్తర్ ప్రదేశ్ |

ఎ) I-A, II-B, III-C, IV-D

బి) I-B, II-C, III-D, IV-A

సి) I-D, II-C, III-B, IV-A

డి) I-C, II-D, III-A, IV-B

**35.** 2014 – 15 నాటికి భారతదేశంలో ఆయా పంటల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రాలకు సంబంధించి సరైంది ఏది?

I. చెరకు – ఉత్తర్ ప్రదేశ్

II. నూనె గింజలు – మధ్యప్రదేశ్

III. పత్తి – గుజరాత్

IV. బంగాళాదుంపలు – పశ్చిమ్ బంగ

ఎ) I, II, III సరైనవి

బి) II, III, IV సరైనవి

సి) I, III సరైనవి

డి) అన్నీ సరైనవి

**36.** 2014 – 15 సంవత్సరానికి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) దేశంలో అత్యధిక ఆహార ధాన్యాలను పండించిన రాష్ట్రం – ఉత్తర్ ప్రదేశ్

బి) దేశంలో అత్యధికంగా ఉల్లి పండించిన రాష్ట్రం – మహారాష్ట్ర

సి) దేశంలో అత్యధికంగా జనుము పండించిన రాష్ట్రం – పశ్చిమ్ బంగ

డి) దేశంలో అత్యధికంగా వరి పండించిన రాష్ట్రం – తమిళనాడు

**37.** పదకొండో పంచవర్ష ప్రణాళిక (2007 – 12 ) కు సంబంధించి కిందివాటిలో సరైనవి ఏవి?

I. ఈ ప్రణాళిక వృద్ధిరేటు లక్ష్యంగా తొలుత 9 శాతాన్ని నిర్దేశించారు.

II. తర్వాత వృద్ధిరేటు లక్ష్యాన్ని 8.1 శాతంగా సవరించారు.

III. వాస్తవంగా ఈ ప్రణాళికలో సాధించిన వృద్ధిరేటు 7.8 శాతం మాత్రమే.

ఎ) I, III సరైనవి

బి) II, III సరైనవి

సి) I, II సరైనవి

డి) అన్నీ సరైనవే

**38.** 2014 – 15 నాటికి ఆయా అంశాల్లో దేశంలో జరిగిన ఉత్పత్తి వివరాల్లో సరికానిది ఏది?

ఎ) ఆహార ధాన్యాలు: 252.68 మిలియన్ టన్నులు

బి) ముడి ఉక్కు: 86.5 మిలియన్ టన్నులు

సి) బొగ్గు: 447.5 మిలియన్ టన్నులు

డి) సిమెంట్: 37.7 మిలియన్ టన్నులు

**39.** 2014 – 15 నాటి ఉత్పత్తి వివరాల ప్రకారం కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) పప్పుధాన్యాలు: 17.20 మిలియన్ టన్నులు

బి) నూనెగింజలు: 26.68 మిలియన్ టన్నులు

సి) వరి: 140.80 మిలియన్ టన్నులు

డి) గోధుమ: 88.94 మిలియన్ టన్నులు

**జవాబులు**

1–ఎ; 2–బి; 3–డి; 4–సి; 5–డి; 6–సి; 7–డి; 8–ఎ; 9–సి; 10–డి; 11–డి; 12–ఎ; 13–బి; 14–డి; 15–బి; 16–ఎ; 17–ఎ; 18–సి; 19–సి; 20–బి; 21–బి; 22–ఎ; 23–సి; 24–డి; 25–డి; 26–ఎ; 27–బి; 28–సి; 29–డి; 30–సి; 31–బి; 32–ఎ; 33–బి; 34–సి; 35–డి; 36–డి; 37–డి; 38–డి.

**రచయిత: డాక్టర్ ఆడెపు వెంకటరమణ**

www.eenadupratibha.net
www.eenadupratibha.net